

RNI NO:TELTEL/ 2023/89546

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 458 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 27 జూన్ 2025 | వెల : 4/-




# పార్టీలకు జూబ్లీ పరీక్ష?

- త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది.
- తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి
- బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు.
- ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలు సిద్ధం
- తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.




**హైదరాబాద్**

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్‌మెంట్ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది.తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్‌లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్‌కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం

- 10 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు
- 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడి
- ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గింది

# డ్రగ్స్ రహిత తెలంగాణనే లక్ష్యం

- యువతను సరైన మార్గంలో పెట్టేందుకు స్పోర్ట్స్ పాలసీని తెచ్చాం
- తెలంగాణకు గొప్ప చరిత్ర ఉంది
- తెలంగాణ ఉద్యమ చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి
- మరి అటువంటి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలనేదే తమ లక్ష్యం
- ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా సరే చట్ట రీత్యా నేరమే



**హైదరాబాద్**

యువత డ్రగ్స్‌కు బానిస అయితే దేశ మనుగడ కష్టమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. యువతను సరైన మార్గంలో పెట్టేందుకు స్పోర్ట్స్ పాలసీని తెచ్చామన్నారు. గురువారం యాంటీ డ్రగ్ డేలో భాగంగా హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. తెలంగాణకు గొప్ప చరిత్ర ఉందని, తెలంగాణ ఉద్యమ చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. మరి అటువంటి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలనేదే తమ లక్ష్యమన్నారు సీఎం రేవంత్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సే నో టు డ్రగ్స్‌కు స్వస్థి చెప్పి.. సే యస్ టు స్పోర్ట్స్‌కి నాంది పలికాలన్నారు బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్. 'తెలంగాణలో స్పోర్ట్స్ కి చాలా సపోర్ట్ చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఒక్కసారి అనే ట్రైల్ ఎప్పుడూ వేయకండి. నా జీవితంలో ఒక్కసారి కూడా తప్పు బాటలో లేను' అని తెలిపారు. డ్రగ్స్‌ను సేవించడమే కాదు.. - మిగతా3లో



## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు

- ఎల్లో హెచ్చరికలు జారీ
- ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని తెలిపింది.
- అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో 3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



## షాకిచ్చిన ట్రంప్.. సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!

తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం


## పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**నిజామాబాద్**

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు





## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు?

- ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసిన కేంద్రం
- ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టత
- 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు

## ఆరోగ్య శాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

- ఒకే రోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది
- ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి



**హైదరాబాద్:**

ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ జరగనుంది. ఒకే రోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పీచ్ ఫాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గడిచిన 17 నెలల్లో 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 3,212 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, - మిగతా3లో




## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా

- 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు
- ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయి

# మేడ్చల్ పురపాలక సంఘంలో అవినీతి కంపు

## కాంట్రాక్ట్ బిల్లులు రావాలంటే పురపాలక సంఘంలో చేయి తడపాల్సిందే..!

## పురపాలక కార్యాలయ సిబ్బంది కనికరించాల్సిందే..!

## కమిషన్ల కోసం కక్కుర్తి,చక్రం తిప్పుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి..




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్27(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది.పురపాలక సంఘం కార్యాలయం పరిధిలో ఏ పని జరగాలన్న లంచగొండితనం రాజ్యమేలుతుంది.ఏశాఖ అధికారి అయిన చేయి తడుపుతేనే ఆ శాఖలో పని జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. దీనికి తోడు స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడంతో స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వారు ఆడిందే ఆటగా సాగుతుంది.

**-కాంట్రాక్టర్ల బిల్లుల మంజూరులో జాప్యం..**

ఇక మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ పనులు చేయాలంటేనే కాంట్రాక్టర్లు భయపడుతున్నారు.పురపాలక సంఘం కార్యాలయంలో పని చేస్తున్న ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చేస్తున్న నిర్వాకం అందుకు కారణమని కాంట్రాక్టర్లు చెబుతున్నారు.చేపట్టిన పనులు పూర్తి అయ్యాక బిల్లులు మంజూరు విషయంలో కాంట్రాక్టర్ చెప్పిన పర్సెంటేజ్ సదరు ఉద్యోగికి నచ్చకపోతే ఆ ఫైలు కమిషనర్ వద్దకు వెళ్లనీయకుండా కావాలని జాప్యం చేస్తున్నారని తెలిపారు.కమిషన్ పర్సెంట్ ఓకే అయితే మాత్రం ఆ కాంట్రాక్టర్ ఫైలుకి వెంటనే నెలల వ్యవధిలో క్లియరెన్స్ వచ్చేస్తుందని తెలిపారు.కానీ కొన్ని సంవత్సరాల ముందే చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని అడిగితే మాత్రం తమని ఏళ్ల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేసి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కార్యాలయంలో అన్యాయాలకు,అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు

# విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి





## అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(సూర్యరేఖ)** విద్యార్థులు తొలి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాలను సాధించే వరకు ప్రతిక్షణం కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే అనుకున్నా లక్ష్యాలను సాధిస్తారని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా విద్యార్థులకు తెలిపారు.గురువారం శామీర్ పేట్ మండలంలో పర్యటించి తూముకుంట, దేవర యాంజల్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి,పదవ తరగతి గదులను,అంగన్‌వాడీ కేంద్రాన్ని రాధిక గుప్తా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు,వర్క్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేసిన వివరాలను విద్యార్థుల సంఖ్య ఎంత..? రెగ్యూలర్‌గా ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠాలు భోదించేటప్పుడు విద్యార్థులు శ్రద్ధతో వినివాటిని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీకి వస్తున్న చిన్నారుల సంఖ్యపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలని గర్భిణీలను గుర్తించి వారికి గుడ్లు, పాలు, పౌష్టికాహారం ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అదే విదంగా నశ ముక్తి భారత్ ర్యాలీలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్,డిఈఓ విజయకుమారి, మున్సిపాలటీ డిఇ సునీత,మేడ్చల్ సిడిపిఓ శారధ, సంబందిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధి హామీ పనులకు సంబంధించిన 15వ విడత ఆడిట్ ప్రజావేదిక

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపీడీ రంగాచారి...






**కొల్చారం,జూన్ 26(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలలో 2024-2025 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి 15వ విడత ఆడిట్ ప్రజావేదిక గురువారం మండల పరిషత్ సమావేశంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపీడీ రంగాచారి,ఎంపీడీవో రఫీ ఉన్నిసా బేగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీడి రంగాచారి మాట్లాడుతూ...క్షేత్ర సహాయకులు మాస్టర్లు వ్రాసే దిద్దుబాట్లు క్రమంలో కొన్ని కొన్ని పొరపాట్లు మినహా 15వ సామాజిక తనిఖీ కొల్చారం మండలంలో ఎక్కడ అవకతవకలు జరగలేదని సామాజిక తనిఖీ బృందం నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు చేసిన మాస్టర్ దిద్దుబాటు చీరలగాను 3622 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.2024-2025 ఆర్థిక సంవత్సరంలో కొల్చారం మండలంలో రూ.4,56,64013 విలువైన ఉపాధి హామీ పంచాయతీ రాజ్, ఈజీఎస్,అటవీ శాఖల ఆధ్వర్యంలో పనులు జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణవేణి ఏపీవో మహిపాల్ రెడ్డి సాంకేతిక సహాయకులు సుధాకర్,సుదర్శన్ మండలంలోని వివిధ గ్రామాల క్షేత్ర సాయి సహాయకులు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## హనీమూన్ తరహా మర్డర్‌ను ఆపేసిన పోలీసులు

**పాట్నా :** మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్లాంటి సీనే.. బీహార్‌లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి? ఆమె చేసిన నిర్వాకంతో సభ్య సమాజం షాకయింది. భర్తను గొంతు కోసి చంపింది. అయితే ప్లాన్ అంతా రివర్స్ కావడంతో ఆమెతోపాటు ఆమె ప్రియుడు కటకటాలపాలయ్యారు. అయితే ఎనిమిదేళ్ల వివాహేతర సంబంధం బయటపడటమే ఈ నేరానికి కారణమని పోలీసులు చెబుతున్నారు.బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలోని డెహ్రీ పట్టణంలో జరిగిన అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆ మహిళ భర్త ఇటీవలే ఆమెకు వేరే వ్యక్తితో సంబంధం ఉందని గుర్తించాడు. ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి.ఘర్షణ, అవమానంగా భావించిన ఆ మహిళ, ఆమె ప్రియుడితో కలిసి తన భర్తను చంపడానికి కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. కోల్‌కతాలో నివసిస్తున్న ఆమె ప్రియుడు జూన్ 22 రాత్రి తన సహచరుడితో కలిసి డెహ్రీకి తిరిగి వచ్చాడు. ఆ సాయంత్రం, కుటుంబం పడుకున్న తర్వాత, ఆ మహిళ ఇద్దరినీ ఇంట్లోకి అనుమతించింది. తన గదిలో భర్తను గొంతు కోసి చంపిందని పోలీసులు వెల్లడించారు.ఈ సంఘటన జరిగిన సమయంలో పక్క గదిలో నిద్రిస్తున్న దంపతుల కుమారుడు మేల్కొని పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో ఒకరు పైకప్పు నుండి దూకి తప్పించుకోలేకపోయారు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ముగ్గురు నిందితులు మహిళతోపాటు ఆమె ప్రియుడు, అతని సహచరుడిని సంఘటన స్థలంలో అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపారు.

## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం చూపింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు పది శాతం మేర తగ్గాయి. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 10.19 శాతం మేర తగ్గినట్లు చెప్పారు. ఏప్రిల్ 22కు ముందు పేర్లు నమోదు చేసుకున్న వారు యాత్రలో పాల్గొనడాన్ని మళ్లీ ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరుగకముందు 2.36 లక్షల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మనోజ్ సిన్హా తెలిపారు. ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గిందన్నారు. అయితే జమ్ముకశ్మీర్ పరిపాలన యంత్రాంగం, భద్రతా దళాలు తీసుకున్న చర్యలు యాత్రికుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. దీంతో యాత్ర రిజిస్ట్రేషన్లు మళ్లీ పెరుగుతున్నాయని వివరించారు. మరోవైపు జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర కోసం పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. బేస్ క్యాంపుల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని, మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో హెలికాప్టర్ ప్రమాదాలు, భద్రతా సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

## అలకనంద నదిలో పడిన బస్సు..

## ఇద్దరు మృతి, 10 మంది యాత్రికులు మిస్సింగ్



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అలనకంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇంకా పది మంది యాత్రికుల ఆచూకీ తెలియడంలేదు. టెంపో ట్రావెలర్ వాహనంలో వెళ్తున్న భక్తుల బస్సు నదిలో పడినట్లు పోలీసులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ నుంచి గౌచార్ మార్గమధ్యంలో ఉన్న బ్రదీనాథ్ జాతీయ రహదారిపై గోల్‌తిర్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి రిలీఫ్, రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. నది నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. రుద్రపయాగ్ దగ్గర ఓ మృతదేహాన్ని గుర్తించారు. గాయపడినవారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన సత్యేంద్ర సింగ్ భండారి తెలిపారు. ప్రమాద సమయంలో టెంపోలో డ్రైవర్‌తో సహా 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 7.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. భక్తులు బద్రీనాథ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. టెంపోలో ఉన్నవారంతా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నుంచి చార్‌థామ్ యాత్రకు వచ్చారు.

## ఈసీ కీలక నిర్ణయం..

## 345 రాజకీయ పార్టీలపై కొరడా




**ఢిల్లీ:** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్) గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# మత్తు మానవ జీవితాన్ని చిత్తు చేస్తుంది





**మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం..**
**విద్యాధికారి శంకర్ రాథోడ్**

**రాజేంద్రనగర్,జూన్26(సూర్యరేఖ)** మాదకద్రవ్యాల వినయోగం సమాజాన్ని మానసికంగా,ఆర్థికంగా నాశనం చేస్తుందని మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యతగా తీసుకుని డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు.అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శేరిలింగంపల్లి ప్రాజెక్టు అధికారిని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ. విద్యార్థులు ఎవరు కూడా మత్తు పదార్థాలకు లోను కాకూడదని,అది తమ బంగారు భవిష్యత్తు నాశనం చేస్తుందని తెలిపారు.ఎవరైనా తమ విద్యాసంస్థల వద్దకు వచ్చి చాక్లెట్లు ఇతర తినుబండారాల మాదిరిగా ఇస్తే ఎవరు తీసుకోవద్దని సూచించారు.మత్తు అనేది మానవ జీవితాలను చిత్తు చేస్తుందని,మాదక ద్రవ్యాల వినియోగం సరఫరా ప్రమాదకరమే కాకుండా చట్ట వ్యతిరేక చర్యలని అత్తాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జయరాజ్ అన్నారు.యువత గంజాయి,డ్రగ్స్ బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.మాదకద్రవ్యాల వినియోగం,రవాణా చేస్తున్న సమాచారం తెలిస్తే డయల్ 100,1908 టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.మత్తు పదార్థాలను సేవించే వారిలో ఆత్మహత్యలు శారీరక సమస్యలకు గురవుతున్నారని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కవిత స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం,వాటి వల్ల నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు అదేవిధంగా ప్లాకార్డ్స్ ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్ఐ ప్రకాష్,శివరాంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ సూపర్వైజర్ ఉమాదేవి,లెక్చరర్లు మురళి రామ కృష్ణ,అంగన్వాడి టీచర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సూపర్వైజర్ పద్మజ,అంగన్వాడి టీచర్లు సుమలత, వసంత ఎం.జ్యోతి స్రవంతి వినోద కల్పన ఆరోగ్యశాఖ సిబ్బంది గౌరీ,ఆశ వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద పెద్ద బ్లాస్టింగ్ శబ్దాలతో ఉక్కిరి బిక్కిరవుతున్నాం





**బండమదారం ప్రజలు..**
**క్రషర్ మిషన్,క్వారీలను పరిశీలించిన అధికారులు..**
**పరిమితికి మించి బ్లాస్టింగ్లు చేస్తున్న రాక్ సాండ్, రోబో సాండ్,గెలాక్సి సాండ్ క్రషర్లు..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(సూర్యరేఖ)** క్రషర్ మిషన్ వల్ల వచ్చే దుమ్ముతో పాటు క్వారీల లో పెద్ద పెద్ద బ్లాస్టింగ్ శబ్దాలతో తమ గ్రామాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయని,తమ గ్రామాలను బ్లాస్టింగ్ శబ్దాలతో పాటు,దుమ్ముల భారిన పడ కుండా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కు బండమాదం గ్రామం ప్రజలు ఫిర్యాదు చేశారు.స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో జిల్లా మైనింగ్ అదికారి సైదులు కాలుష్య నియంత్రణ అధికారిణి స్వప్న పలువురు అధికారులు గురువారం మేడ్చల్ మండల రెవిన్యూ పరిధిలోని గిర్మాపూర్, రాయిలాపూర్,బండ మాదారం గ్రామాలలో ఉన్న క్వారీలతో పాటు క్రషర్ మిషన్,లను పరిశాలించారు. ఈ మూడు గ్రామాల్లోని రాక్ సాండ్,రోబో సాండ్, గెలాక్సి సాండ్ క్రషర్ మిషన్,లు చేస్తున్న పరిమితి మించి బ్లాస్టింగ్లు,క్రషర్ మిషన్ వల్ల వస్తున్న దుమ్ముతో పాటు పరిమితి మించి టిప్పర్ లలో డస్ట్ తరలించడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుతో అధికారులు స్పందించి మూడు గ్రామాల్లో ఉన్న ఇళ్లను,క్రషర్ మిషన్లను క్వారీలను పరిశీలించారు

**-క్రషర్ మిషన్ వల్ల, పెద్ద పెద్ద బ్లాస్టింగ్ వల్ల రోగాల భారిన పడుతున్నాం..**



మేడ్చల్ మండలం రెవిన్యూ పరిధిలోని గిర్మాపూర్, రాయిలాపూర్ బండమాదారం గ్రామాలలో ఉన్న క్వారీలతో పాటు క్రషర్ మిషన్ల వల్ల మూడు గ్రామాల ప్రజలందరు రోగాల బారిన పడుతున్నారని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేశారు.క్రషర్ మిషన్ లు క్వారీలలో పరిమితిని మించి చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల తన గ్రామాల్లోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని బాధితులు వాపోయారు.దీంతో పాటు క్రషర్ మిషన్ల వల్ల తినే ఆహారంతో పాటు,ఇంట్లోని పాత్రలపై దుమ్ము వచ్చి చేరుతుందన్నారు.రోజంతా దుమ్ములోనే బతకాల్సి వస్తుందని,గ్రామంలోని చాలా మంది రోగాల భారిన పడ్డ రోజులు కూడా ఉన్నాయన్నారు.క్రషర్ మిషన్ లు ఏర్పాటు చేసిన టిప్పర్లలో 20 టన్నులకు బదులు 40 టన్నుల డస్ట్, కంకర తీసుకెల్తున్న సమయంలో రోడ్లపై పడిపోతుందని,ఆ రోడ్లపై వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయని గ్రామస్తులు తెలిపారు.మితిమీరిన శబ్దాలు చేసే బ్లాస్టింగ్ ల వల్ల ఇళ్లపై కప్పులు పెచ్చులూడడంతో పాటు ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయన్నారు.దీనిపై గ్యాలక్సీ సాండ్ క్రషర్ మిషన్ వారికి చెప్తే ఈ క్రషర్ మిషన్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే దని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండని బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేశారు.ఈ క్రషర్ మిషన్లపై అధికారులకు గత కొన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని తమ గ్రామాల్లోని ప్రజలను కాపాడాలన్నారు.

## ఘనంగా నర్సింహా రెడ్డి,విజయలక్ష్మిల పెద్ద కుమారుడు మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అందోల్,జూన్26(సూర్య రేఖ)** నర్సింహా రెడ్డి,విజయలక్ష్మిల పెద్ద కుమారుడు మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జహీరాబాద్ బైపాస్ లో గల విందు హోటల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారి స్నేహితులు ప్రశాంత్ రెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలకు 'నో 'చెబుతూ జీవితానికి 'ఎస్' చెప్పాలి..

**సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య కుమార్**
**మాదకద్రవ్యాలు వాడడం వల్ల జీవితం అంధకారం..**





**చేగుంట,జూన్ 27(సూర్యరేఖ)** మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య కుమార్ అన్నారు.గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి చేగుంట ఆర్టీసీ బస్టాండ్ వరకు పాఠశాల విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మాదకద్రవ్యాలపై వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చైతన్యకుమార్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల వాడకం జీవితాన్ని అందరంలోకి నెట్టడమే కాకుండా జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందని తెలిపారు. "మాదకద్రవ్యాలకు నో చెబుతూ జీవితానికి ఎస్ చెప్పాలని" సందేశాన్నిచ్చారు.విద్యార్థి దశ నుంచే చిన్నారులు చెడు వ్యసనాలు,డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని నీరజ, చేగుంట ఏఎస్ఐ శ్రీనివాస్,ఉపాధ్యాయులు రఘుపతి చల్లా లక్ష్మణ్,రావుల వెంకటేష్,సురేందర్, శారద,కానిస్టేబుళ్లు షరీఫ్ రవీందర్ గౌడ్,నాయుడు, శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు రేణుక పద్మ సుగుణ, స్వర్ణలత శ్రీవాణి నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్‌ను తీసుకున్నా నేరమేనన్నారు టీజీఎన్ఏబీ డైరెక్టర్ సందీప్ శాండిల్య. ఒక్క గోవా లోనే ఒక్కో హవాలా ఆపరేటర్ 2 రోజుల్లో 50 లక్షల విలువ చేసే డ్రగ్స్ ను అమ్ముతున్నారు. గతం లో డ్రగ్స్ కన్స్యూమర్లకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపే వాళ్ళం, కానీ పాలసీ లో మార్పులు తెస్తున్నామన్నారు. డ్రగ్స్ తీసుకుంటే కస్టడీకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తాము. కన్స్యూమర్లును డి అడిక్షన్ సెంటర్లకు తరలిస్తాం' అని తెలిపారు.

**రైజింగ్ తెలంగాణ స్ఫూర్తినిస్తుంది: రామ్ చరణ్**

కొన్ని సంవత్సరాలు క్రితం స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారనీ విన్నాను. 2014 లో 3, 4 క్లాస్ చదివే పిల్లలకు ఐస్ క్రీమ్ లలో డ్రగ్స్ ఇచ్చారని తెలిసి పేరెంట్స్ ధర్నాలు చేశారు. డ్రగ్స్ అంత డీప్ గా వెళ్లిపోయాయి. ఫిజికల్ వర్క్ అవుట్, ఒక షూటింగ్, కుటుంబంతో క్వాలిటీ టైమ్, స్పోర్ట్స్ ఒక రోజుకి ఇది చాలు. పిల్లలని స్కూల్స్ కు పంపాలంటే భయమేసే పరిస్థితులు ఉండకూడదు.. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా బావున్నాయి. ప్రభుత్వానికి ఇలాంటి మంచి కార్యక్రమంలో మా తోడ్పాటు ఉంటుంది' అని రామ్‌చరణ్ తెలిపారు.

**ఒక దేశాన్ని నాశనం చేయాలి అంటే వార్ అవసరం లేదు: విజయ్ దేవరకొండ**

ఒక దేశాని నాశనం చేయాలి అంటే వార్ అవసరం లేదని, యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలని సినీ హీరో విజయ్ దేవరకొండ తనదైన శైలిలో చెప్పుకొచ్చారు.కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిషత్ నీ నాశనం చేయాలి అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి డ్రగ్స్ కి అలవాటు పడితే కోలుకోవడం కష్టం. డ్రగ్స్ అలవాటు చేసే వారికి దూరంగా ఉండండి. డ్రగ్స్ కి దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండండి

**డ్రగ్స్ తీసుకుంటే ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తాం: దిల్‌రాజు**

ఇక మీదట ఎవరైనా డ్రగ్స్ తీసుకున్న సినిమా రంగానికి చెందిన వారిని ఇండస్ట్రీ నుంచి బహిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నిర్మాత దిల్ రాజ్ స్పష్టం చేశారు. ఇప్పటికే మలయాళం ఫిలిం ఇండస్ట్రీ లో డ్రగ్స్ తీసుకునే వారిని ఇండస్ట్రీ నుండి బహిష్కరిస్తున్నారని, ఇక్కడ కూడా త్వరలో అలాంటి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు..



**హైదరాబాద్:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య అరేబియన్ సముద్ర తీర ప్రాంతం నుంచి ద్రోణి ఒకటి దక్షిణ గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 1.5 – 7.6 కి.మీ మధ్యలో ఏర్పడిందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ లో 3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# ఫీజుల బోర్డులు ఎక్కడ..?

**గుట్టుగా ఫీజుల వ్యవహారం..**

**పుస్తకాల పేరుతో భారీ దోపిడి..**


**ప్రాథమిక విద్యతో రూ.వేలల్లో వసూలు..**


**విద్యాశాఖ హెచ్చరికలు బేఖాతర్..**

**పాఠశాలల్లో అమలుకాని నిబంధనలు..**

**'ప్రైవేటు'లో ఎడాపెడా బాదుడు..**

**చోద్యం చూసిన విద్యాశాఖ అధికారులు..**





మండలంలోని అధిక శాతం ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి.విద్యాసంస్థలు,చదువు కోసం పిల్లలను చేర్పించేందుకు వెళుతున్న తల్లిదండ్రుల మధ్య ఫీజుల వ్యవహారం గుట్టుగానే సాగుతోంది. ఏ పాఠశాలలో ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారన్న లెక్కలు విద్యాశాఖ వద్ద లేవు.విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలల వద్ద ఏర్పాటు చేయాల్సిన ఫీజుల బోర్డులు మచ్చుకైనా కనిపించవు.దీంతో చేసేది లేక యాజమాన్యాలు చెప్పినంత చెల్లించక తప్పడం లేదు..

**చేగుంట,జూన్ 27(సూర్యరేఖ)** పాఠశాలలన్నింటిలో ఫీజుల వివరాలతో కూడిన బోర్డులు తప్పకుండా వేలాడదీయాలి.ఎవరైనా, ఎక్కడైనా బోర్డులు ఏర్పాటు చేయకపోతే ఊరుకునే ప్రసక్తి లేదు. కచ్చితంగా ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో ప్రకటించాలి. ప్రభుత్వం ప్రకటించిన ఫీజులకు ఒక్కపైసా కూడా అదనంగా తీసుకోవడానికి వీల్లేదు.ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామని విద్యాశాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలకే పరిమితమవుతున్నాయి.ఆచరణలో విఫలమవుతున్నాయి.మరొక పక్క తమ నోటికి వచ్చిన మొత్తాన్ని ఫీజుగా చెప్పడం...ఆపై డిస్కౌంట్ పేరుతో ఐదో...పదో తగ్గించడం. లేదంటే అందిన కాడికి వసూలు చేయడం...ఆపై పుస్తకాలు,ఇతర ఖర్చుల పేరుతో అదనంగా బాదేయడం..ఏ తరగతికి ఎంత ఫీజో బయటికి చెప్పకపోవడం..నచ్చినంత దోచేయడం..తమ బిడ్డలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే తల్లిదండ్రుల ఆశను 'సొమ్ము చేసుకోవడం'.. కీలకమైన ఫీజు బోర్డులు మచ్చుకైనా పెట్టకపోవడం..ఒక్కోవిద్యార్థికి ఒక్కో రకమైన ఫీజు వసూలు చేయడం ప్రైవేటు పాఠశాలలకు ప్రతి ఏటా ఆనవాయితీగా కొనసాగుతోంది.

**-సౌకర్యాలు అంతంత మాత్రమే..**

పోనీ వసూలు చేస్తున్న ఫీజులకు తగ్గట్టు సౌకర్యాలైనా ఉంటున్నాయా అంటే అవీ ఉండడం లేదు.విద్యాశాఖ అధికారులు పదే పదే హెచ్చరించడం వల్ల మండలంలో గతంలో కొన్ని పాఠశాలల వద్ద ఫీజుల వివరాలు పొందుపరుస్తూ బోర్డులను ఉంచేవారు.విద్యాశాఖ అధికారులు ఆ బోర్డులను ఎప్పుడూ చూడడం గానీ. పాఠశాలల ను తనిఖీలు చేయడం గానీ లేకపోవడంతో ఇప్పుడు బోర్డులను తీసేశారు. సుమారు 90 శాతం పాఠశాలల్లో ఇప్పుడు ఫీజుల బోర్డులు కనిపించడం లేదు.అధికారులు సైతం ఈ ఏడాది దీనిపై తూతూ మంత్రంగా చెప్పడం తప్ప. పెద్దగా దృష్టి పెట్టకపోవడం విశేషం. అధిక శాతం యాజమాన్యాలు ఫీజులను అమాంతం పెంచేసి..గుట్టుచప్పుడు కాకుండా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నాయు. ప్రస్తుతం చేగుంట,మాసాయిపేట మండలంలో 100కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి.వీటిలో ఎల్కేజీకి రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు.ఆ తరువాత యూకేజీ ఒకట ,రెండు,తరగతుల నుంచి పదో తరగతి వరకు ఏటా కనీసం రూ.10 వేల నుంచి 20 వేల వరకూ పెంచుకుంటూపోతున్నాయి.

**-ప్రతి ఏటా ఫీజు పెంపు..**

ఒక్కో తరగతికి ఏటా సగటున రూ.5 వేల నుంచి రూ.7వేల వరకూ పెంచుతున్నాయి.దీనికి అదనంగా భవన సముదాయం సెస్,పాఠ్య పుస్తకాలు, బ్యాగులు,దుస్తులు,కల్చరల్,బస్సు,క్రీడల ఫీజులంటూ బాదేస్తున్నారు.వాస్తవానికి అధిక శాతం పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు.క్రీడల సంగతి ప్రైవేటు పాఠశాలలు ఏనాడో పక్కన పెట్టేశాయి. ఏటా అన్నిచోట్లా ఇదే పరిస్థితి. ప్రాథమిక తరగతులు మొదలు టెక్నో పేరుతో అదనపు బాదుడు తల్లిదండ్రులకు భారమవుతోంది. చిన్నా,పెద్ద తరగతుల మధ్య తేడా లేకుండా పుస్తకాలకే రూ. వేలల్లో వసూలు చేస్తున్నారు. పాఠశాలలు తెరిచేసరికి ప్రతి ప్రైవేటు పాఠశాలలోనూ కచ్చితంగా బోర్డులు వేలాడదీయాలని ఈ ఏడాది అధికారులు హెచ్చరించినప్పటికీ ఎక్కడా అవి కనిపించడం లేదు. విద్యాశాఖ అధికారులు కేవలం హెచ్చరికలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఫీజు పుస్తకాలు, ఇతరత్రా వాటికి సంబంధించి ధరలకు బోర్డులు బయట ప్రదర్శించేలా చర్యలు చేపడితే బాగుంటుందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

**-ఉపాధ్యాయుల అర్హతలూ ప్రకటించాలి..**

అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న సిబ్బంది విద్యార్హతలతో కూడిన బోర్డులను సైతం కచ్చితంగా తల్లిదండ్రులు చూసుకున్నాకే తమ పిల్లలను చేర్చుకుంటారు.కానీ విద్యార్హతలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేస్తున్నవి వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు.చాలా పాఠశాలలు కనీస అర్హతలు లేని వారిని సైతం ఉపాధ్యాయులుగా నియమించుకుంటున్నాయి.అర్హత ఉన్న వారిని నియమిస్తే అధిక మొత్తంలో జీతాలు చెల్లించాల్సి వస్తుంది.అందుకే పది,ఇంటర్ చదివిన వారిని ఉపాధ్యాయులుగా చేర్చుకుంటూ వారితోనే నెట్టుకొస్తున్నాయి.ప్రాథమిక స్థాయిలో ఎల్కేజీ, యూకేజీ,ఒకటి,రెండు తరగతుల విద్యార్థులకు కేవలం తరగతి గదిలో కూర్చోబెడితే చాలనే ధోరణి అనేక పాఠశాలల్లో ఉంటోంది.ఇంటికి వెళ్లే సమయంలో వారికి నోట్ పుస్తకాల్లో హోంవర్క్ కుప్పలు తెప్పలుగా ఇచ్చేస్తూ ఇంటి దగ్గర తల్లిదండ్రులతో పరోక్షంగా బోధన చేయించుకుంటున్నారు.కానీ ఈ విషయం తెలియని తల్లిదండ్రులు హోంవర్క్ ఎంత ఎక్కువ ఇస్తున్నారంటే పాఠశాలల్లో ఇంకెంత ఎక్కువ బోధిస్తున్నారోననే భ్రమల్లో ఉంటున్నారు.

**-పాఠశాల మారాలంటే నరకం..**

ఒకసారి ఒక పాఠశాలలో చేరిన తరువాత అక్కడ నచ్చినా...నచ్చకపోయినా పడి ఉండాల్సిందేనన్న ధోరణి కొన్ని పాఠశాలల యాజమాన్యాలు అవలంబిస్తున్నాయి.తమ పిల్లాడిని మరో పాఠశాలకు మారుస్తామని తల్లిదండ్రులు అంటే.. వచ్చే ఏడాదికి సంబంధించిన ఫీజులు మొత్తం కట్టాకే వెళ్లాలని వేధిస్తున్నారంటూ తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.తల్లిదండ్రులకు వేరే ఊరికి బదిలీ అయిపోయి వెళ్తున్నావారు. పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లిస్తే తప్ప విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా వేధిస్తున్న పాఠశాలలు అనేకం ఉన్నాయి.ప్రైవేటు పాఠశాలల దోపిడిపై విద్యాశాఖాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రచ్చబండ కార్యక్రమం..

**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రాందాస్ మల్లేశంగౌడ్..**

**కొల్చారం,జూన్26,(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని ఎనగండ్ల గ్రామంలో గురువారం శక్తి కేంద్ర ఇన్చార్జి శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రచ్చబండ కార్యక్రమానికి మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాందాస్ మల్లేశం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నరేంద్రమోడీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్ఈడి వీధిలైట్లు, స్మశాన వాటిక,డంపింగ్ యార్డ్,సిసి రోడ్లు గ్రామాలలో స్వచ్ఛభారత్,ఉచిత రేషన్ బియ్యం ఇలా ఎన్నో కార్యక్రమాలు గత 11 సంవత్స రాలుగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం అనేక కార్య క్రమాలు చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు ఘనపూర్,హరీష్ మండల ఉపాధ్యక్షుడు వెంకట్ యాదవ్,మాజీ ఉపాధ్యక్షుడు గుత్తి ప్రకాష్,మండల కార్యదర్శి నాగరాజు మండల సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్,మల్లేష్ యాదవ్ అధ్యక్షులు మంగలి లింగం,నాయి విట్టల్,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



## అంగీకార సమస్యలపై ఆదేశాలు వచ్చేలా ఒత్తిడి తేవాలి

**సిఐటియు నాయకులు తుమ్మల రాజారెడ్డి,మందా నరసింహా రావు**



**మందమర్రి,జూన్26(సూర్య రేఖ)** గుర్తింపు సంఘంతో గత స్ట్రక్చరల్ మీటింగ్ లో జరిగిన అంగీకార సమస్యల పై సింగరేణి యాజమాన్యంతో ఆదేశాలు వచ్చేలా ఒత్తిడి తేవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి మందా నరసింహా రావు లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డైరెక్టర్ (పా) తో గత సంవత్సరం గుర్తింపు సంఘంతో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో పలు అంశాలపై అంగీకారం కుదిరిందని,మరికొన్ని అంశాలపై చైర్మన్ వద్ద జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ లోను అంగీకారం తెలిపినట్లు చెప్పిన ఏఐటీయుసీ నాయకులు వాటన్నింటిపై ఈ స్ట్రక్చర్ సమావేశంలో ఆదేశాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల సొంతింటి కల,మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ అంశాలు,అలవెన్స్లపై ఐటి మాఫీ వంటి కార్మికుల ఎదుర్కొంటు న్న సమస్యలపై,పలు క్యాడర్ స్కీముల మార్పులు కొలిండియాలో లేని 11 రకాల అలవెన్సులు,సింగరేణి క్యాంటీన్లలో పెరిగిన ధరలకు అనుగుణంగా సరుకుల రేట్లు పెంచి యాజమాన్యమే నడిపించడం,ఈపీ ఆపరేటర్లకు టైం బాండ్ ప్రమోషన్లు,మైనింగ్ స్టాఫ్ ట్రేడ్స్ మెన్స్ ఈపీ ఆపరేటర్లకు మెడికల్ అన్ ఫిట్ అయినప్పుడు సర్ఫేస్లో అదే డిసిగ్నేషన్ పై ఉద్యోగం కల్పించడం,ట్రేడ్స్ మెన్ లకు జ్యూరిడిక్షన్ అమలు చేయడం,కార్మికులు సామాన్లు భద్రపరచుకునేందుకు సేఫ్టీ లాకర్ల ఏర్పాటు వంటి సమస్యలపై ఇప్పటివరకు ఎలాంటి సర్క్యులర్ ఇవ్వలేదని వీటిపై ఈ సమావేశంలో యాజమాన్యాన్ని ఒప్పించి వెంటనే సర్క్యులర్లను ఇప్పించాలని,లేని పక్షంలో కార్మికులలో బంగపాటు తప్పదని,కోల్ ఇండియాలో పెరిగి అమలవుతున్న టిఏ,డిఏలను సింగరేణిలోనూ అమలు చేయడం,ఆగిన మెడికల్ బోర్డు పునరుద్ధరణ,ముఖ్యంగా నైనీ బ్లాక్ కు సింగరేణి నుండి ఎవరు వెళ్లడానికి ఆసక్తి చూపకపోతే జూనియర్లను పంపిస్తామని ఇబ్బందులకు గురి చేయడం మానుకొని ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్ చేసుకునేలా చూడాలని,లాభాల వాటాను ప్రతి సంవత్సరం జూలైలో ఇచ్చేలా అగ్రిమెంట్లు చేసుకోవాలని,నూతనంగా తీసుకువచ్చిన ట్రాన్స్ఫర్ పాలసీలలో పలు సవరణలు చేయాలని,ప్రస్తుత ధరలకు అనుగుణంగా నిమ్స్ టారీఫ్ రేట్లు పెంచాలని,కార్మికులకు సింగరేణి ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలని,కంపెనీ అవసరాల నిమిత్తం సర్ఫేస్ లో పెట్టుకోమని బోర్డు వేసినప్పుడు,సర్ఫేస్ లో పెట్టుకున్న కార్మికులకు బేసిక్ తగ్గించే విధానాన్ని ఆపు చేయడం వంటి డిమాండ్లపై చర్చించాలని వారు డిమాండ్ చేసారు.

## మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**నెన్నెల ఎస్సై**





**బెల్లంపల్లి,జూన్26(సూర్య రేఖ)** గంజాయి నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ భారీ అవగాహన ర్యాలీ నెన్నెల మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నెన్నెల ఎస్సై పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల,అక్రమ రవాణా దినోత్సవ సందర్భంగా నెన్నెల ఎస్సై"మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ"ని గురువారం ఘనంగా నిర్వహించారు.మందమర్రి సింగరేణి గ్రౌండ్ నుండి మార్కెట్ మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీ పాఠశాలల విద్యార్థులు,యువత,రాజకీయ నాయకులు,మహిళలు,పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు."మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి" వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు.అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువత ప్రతిజ్ఞ చేసి,"యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా సంతకాలు చేశారు.ఈ సందర్భంగా నెన్నెల ఎస్సై మాట్లాడుతూ.."దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది.అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై పురోగతికి,ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు.సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి.పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుంది" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత







**బెల్లంపల్లి సమస్యల పరిష్కారానికి కృషి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి,జూన్26(సూర్యరేఖ)** బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, అధ్యక్షతన బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల్లో అవినీతి బాగా పెరిగిపోయిందని తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో కూడా ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నిక అయిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా అవినీతి హద్దు మీరిందని,ఎమ్మెల్యే అండదండలతో ఎమ్మెల్యే అనుచరులు అన్ని రంగాల్లో తీవ్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బెల్లంపల్లి కూరగాయలు మార్కెట్ సముదాయంలో స్టాళ్లు కేటాయింపులో కూడా అవినీతి జరిగిందని అర్హులకు కేటాయించాల్సిన స్థళ్లను ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులు అక్రమంగా వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు ఇప్పించుకున్నా రని తెలిపారు.ఈ విషయమై బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయడానికి వచ్చిన తమను కార్యాలయంలోనికి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పొలీస్ లతో అక్రమంగా అడ్డుకున్నారని,ప్రభుత్వ కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకునే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలవడానికి వచ్చిన తమను అడ్డుకోవడం పోలీసులకు న్యాయం కాదని,అలాగే అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు.అర్హులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి కూరగాయలు మార్కెట్ సముదాయ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అవినీతికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనర్హులకు కేటాయించిన స్థళ్లను రద్దు చేసి వెంటనే అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో చట్టపరంగా సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అర్హులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే బెల్లంపల్లి,నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తమను కలవాలని, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తామని,అధికారంలో ఉన్నా, లేకున్నా అనునిత్యం ప్రజాసేవకు సంసిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,బెల్లంపల్లి మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ సుదర్శన్,బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్,బెల్లంపల్లి మాజీ ఎంపీపీ సుభాష్ రావు,బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్ కుమార్,మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలు

**ఆషాడ మాసాన శ్రీజగదాంబికా అమ్మవారు తొలి బోనం..**
**మంత్రి పొన్న ప్రభాకర్**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 26 (సూర్యరేఖ)** తెలంగాణరాష్ట్ర ప్రభూత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గోల్కోండ కోటలోని జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి బోనాల జాతర, సంస్కృతికి ప్రతీకగా నిలిచేలా వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయం,గోల్కోండ కోట జగదాంబ మహాంకాళీ దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొంటే చంటిబాబు బృందం సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా ప్రారంబమైనాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభూత్వం పక్షాన దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తొలి బోనము సమర్పించగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,హైద్రాబాద్ జిల్లా ఇన్చార్జీ మంత్రి పొన్న ప్రభాకర్,లు ప్రభుత్వ లాంచనాలతో అమ్మవారికి ప్రభూత్వం పక్షాన పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరువతో బోనాల పండుగను రాష్ట్ర పండుగగా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందు రూ.20 కోట్ల ఖర్చు చేస్తుందన్నారు.వివిద అమ్మవార్ల దేవాలయాలను బోనాల ఘనంగా నిర్వహించేందుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు.గోల్కోండ ఉత్సవాలు దేశ విదేశాల నుండి కూడ భక్తులు వస్తారని అన్నారు.ఆషాడ మాసంలో హైదరాబాద్లోని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న బోనాల సంబురాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని అన్నారు.హైదరాబాద్ ప్రజలు వచ్చే భక్తులకు మంచి ఆతిధ్యం ఇచ్చేలా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని సూచించారు.బోనాల పండగ సందర్భంగా మూడు వేల దేవాలయాలకు పండగ కోసం రూ.20 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. నెల రోజుల పాటు వివిధ ఆలయాల్లో బోనాలు సమర్పిస్తూ రంగం కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.గోల్కోండ బోనాల జాతర ఉత్సవాలకు రాష్ట్రం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగ కుండా,తోపులాటకు గురికాకుండా ఉండేందుకు పటిష్టమైన భారికేడ్లను ఏర్పాటు చేయడం,విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగ కుండా ఉండేందుకు అదనపు ట్రాన్స్ ఫార్మర్లు,జనరేటర్లు,భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.బోనాలు ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు అవసరమైతే అదనపు బలగాలను ఉపయోగించడం జరుగుతుందన్నారు.ముఖ్యమైన కుడళుసమస్యాత్మక ప్రాంతాలలో తాత్కాలికంగా సీసీ కేమెరాలను ఏర్పాటు చేయడం భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. జగదాంబ మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో ఈ సంవత్సరం సంవృద్ధి వర్షాలతో పాడి పంటలతో అందరూ ఆరోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, సీపీ సీవీ ఆనంద్,కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బోనమెత్తిన ఎంపీ ఈటల రాజేందర్..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్26(సూర్యరేఖ)** గోల్కోండ కోటలోని జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి బోనాల జాతర మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక బోనాల పండుగ అని, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంపీ ఈటల రాజేందర్ ఆషాఢ మాసంలో తొలి బోనంను గోల్కొండలోని శ్రీజగదాంబిక అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,కార్వాన్ నియోజకవర్గం పార్టీ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి పూజలు చేసి,బోనం సమర్పించిన..ఠాకూర్ జీవన్ సింగ్.



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర పండుగ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా గోల్కొండ జగదాంబికా అమ్మవారి బోనాల ఉత్సవం ప్రారంభం రోజైన తోలి రోజు కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్చార్జి ఠాకూర్ జీవన్ సింగ్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్,లు అమ్మవారికి తొలి బంగారు బోనం సమర్పించి,అమ్మవారి ఉత్సవ మూర్తి ప్రత్యేక పూజ నిర్వహించారు.పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్,సోమచారి,మల్లేష్,లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం..

**మందుముల పరమేశ్వర్‌రెడ్డి**



**ఉప్పల్,జూన్ 26(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎలిమేటి ప్రమీల రూ.60 వేలు,భవాని రూ.60 వేలు భిక్ష పతి రూ.55 వేలు,శైలజ రూ.45 వేలు మోహన్ క్రాంతి రూ.60 వేలు,శాంతమ్మ రూ.60 వేలు,ఎండి సాదిక్ రూ.60 వేలు,చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ హెచ్ బి. కాలనీ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంపల్లి బాలరాజు అల్లూరయ్య విట్టల్ నాయక్,పసుల లుకాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారం అరుణ్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, నెమలి అనిల్ కుమార్,కిషోర్,వంశీ, సర్ఫరాజ్,ముత్యాల నరేష్ రఘు సురేష్ గుప్త, వెంకట్ గౌడ్,సురేశ్ గౌడ్,రాములు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కార్పొరేటర్ గీతాప్రవీణ్ సమీక్ష సమావేశం..

**మంజూరైన పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు చేపట్టాలి..**
**కార్పొరేటర్ బన్నాల**



**ఉప్పల్,జూన్ 26 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ హరిలాల్ డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాధిక తో జిహెచ్ఎంసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్‌లోనీ మూడు కోట్ల నిధులతో చేపడుతున్న మోడల్ గ్రేవీ యార్డ్ పనులు నత్త నడకన నడుస్తున్నాయని బ్యాంక్ కాలనీలో రూ.70 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు సాగటం లేదని డివిజన్లో మంజూరైన పనులను కాంట్రాక్టర్లతో త్వరతగతిన ప్రారంభించాల్సిందిగా,లేనియెడల పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు నోటీసు లు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.అదేవిధంగా మంజూరై పనులను వెనువెంటనే టెండర్లు పిలిపించి పనులు మొదలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఈఈ హరిలాల్ ని కోరడం జరిగింది.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం జిహెచ్ఎంసి కమిషనర్,జోనల్ కమిషనర్ల ద్వారా ఎన్నో నిధులు శాంక్షన్ చేస్తున్నారని వాటిని వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపల్ ఈ.ఈ.హరిలాల్ మాట్లాడుతూ...తప్పకుండా నత్తనడకన నడుస్తున్న పనులు డి.ఈ.ఏఈ.లతో పర్యవేక్షించి పనులు త్వరత గతిన పూర్తయ్యే విధంగా,కొత్తగా శాంక్షన్ అయిన పనులన్నిటికీ వెనువెంటనే టెండర్లు పిలిచే విధంగా అన్ని చర్యలు చేపడతానని,పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లపై కూడా తప్పకుండా నోటీసులు జారీ చేస్తానని కాంట్రాక్టర్లపై చర్యలు చేపడతానని అన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీ కమిషనర్,గా బాధ్యతలు స్వీకరించిన రమేష్





**బెల్లంపల్లి,జూన్26 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా రమేష్ బాధ్యతలు చేపట్టారు.ఈ మేరకు గురువారం మున్సిపాలిటీలోని తన చాంబర్లో ఆయన ఫైల్ పై సంతకం చేసి ఉద్యోగంలో జాయిన్ అయ్యారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన శ్రీనివాసరావు హెచ్ఎంఏ కి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో మేనేజర్ గా పని చేస్తున్న తన్నీరు రమేష్ కమిషనర్ గా పదోన్నతి పొంది బెల్లంపల్లికి బదిలీ అయ్యారు.ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన రమేష్ కు మున్సిపల్ అధికారులు,సిబ్బంది పుష్పగుచ్ఛ అందజేసి స్వాగతం చెప్పారు.ఈ సందర్భంగా శాలువాకప్పి మర్యాదపూర్వకంగా సన్మానం చేసి తమను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...బెల్లంపల్లిలో ప్రజలకు సేవ చేయడానికి ఇక్కడికి వచ్చానని,ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ వద్దకు వస్తే సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని,ప్రజా సమస్యపై ముందుంటానని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరకు నిధులు పెంచి,కొత్త దేవాలయాలకు నిధులు మంజూరు చేయండి



మంత్రి కొండ సురేఖను కలిసి విజ్ఞప్తి చేసిన ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్,జూన్26 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలకు బోనాల పండుగ సందర్భంగా గతంలో కన్నా ఎక్కువ నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కొన్ని కొత్త దేవాలయాల కూడా నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గడ్డం రవికుమార్ రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, సుర్వి మురళిగౌడ్,ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్,మాజీ- ఏఐవైసీ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బరంపేట కృష్ణ బిక్షపతి చారి,లు కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి కొండ సురేఖ కొత్త దేవాలయాలకు నిధులు మంజూరు అయ్యేలా నిధులు పెంచేందుకు చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

## వాసవినగర్ లో రూ.6 లక్షలతో నిర్మించే డ్రైనది పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్






**ఉప్పల్,జూన్26 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్లోని వాసవినగర్ వీధి-1లో సుమారు రూ.6లక్షలతో నిర్మించే డ్రైనేజీ పైపులైను పనులను కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ...డ్రైనేజీ పైపులైనుకు అడ్డుగా బండరాళ్లు ఉండడంతో మురుగు నీరు సాఫీగా సాగడం లేదని,బండను పగులగొట్టి పెద్ద పైపులైను వేసి మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వాసవినగర్ వీధి నెంబర్ -3 లోని డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఎ.ఈ.రవీందర్,వర్క్ ఇన్స్పెక్టర్ కిషన్,బిజెపి నాయకులు సంజయ్ పటేల్,గడ్డం సాయికిరణ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి స్థానికులు సంగప్ప,కోటమర్తి వెంకటేష్,తుమ్మలి రవి,తదితరులు పాల్గొన్నారు.

### రామంతపూర్ సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను కలిసిన

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు..**



**ఉప్పల్,జూన్26 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డివిజన్లోని ఆర్టీసీ కాలనీ,వెంకట సాయి నగర్,వాసవినగర్,శ్రీనగర్ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి ముఖ్య విషయాలు తెలియజేశారు.ప్రగతినగర్లోని ప్రైమరీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ అవసరం ఉన్న విషయాన్ని వివరించారు.రామంతపూర్ భగాయత్ విషయానికి వస్తే,ఇది స్లమ్ ఏరియాగా గుర్తించబడినప్పటికీ, మిగతా కాలనీల్లా అన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని,అలాగే పన్నుల విషయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయాలపై కమిషనర్ వెంటనే స్పందించి,తదుపరి చర్యల కోసం జోనల్ కమిషనర్ తో ఫోన్ ద్వారా చర్చించారు.

### జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సాయిజన్ శేఖర్



**ఉప్పల్,జూన్26(సూర్యరేఖ)**ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు సురేష్ కుటుంబానికీ నాచారం బీఆర్ఎస్ నాయకుడు సాయిజన్ శేఖర్ అండగా నిలిచారు.ఇటీవల ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో పాల్గొన్న సాయిజన్ శేఖర్ జర్నలిస్టు సురేష్ కుటుంబానికి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు సభాముఖంగా ప్రకటించారు.ఈ మేరకు ఆయన గురువారం ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురి లోని జర్నలిస్ట్ సురేష్ ఇంటికి వచ్చి ఆయన సతీమణి మమతకు రూ.20 వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమానికి,ఆరోగ్య భద్రతలకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఉప్పల్ లో ఆపరేషన్ సిందూర్ శోభయాత్ర..



**ఉప్పల్,జూన్26(సూర్యరేఖ)** శ్రీ సరస్వతీ శిశు మందిర్,ఉప్పల్ ప్రాథమిక పాఠశాల నుండి గురువారం ఉదయం పాఠశాల విద్యార్థులతో ఆపరేషన్ సిందూర్ శోభయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల అంజిరెడ్డి,పాఠశాల మాతజీలు బొమ్మిడి మంజుల,పలుగు భార్గవి,వేమిరెడ్డి అనిత, పోషకులు శ్రీయోభిలాషులు పురప్రముఖులు విద్యాభిమానులు స్వయం సేవకులు విద్యార్థులు, పాల్గొన్నారు.

### గోల్కొండ జగదాంబిక అమ్మవారికి పూజలు.. బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత

**ఎమ్మెల్సీ కవితను గజమాలతో సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు సామ సురేందర్ రెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్26(సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా గోల్కొండ జగదాంబికా అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభం రోజైన తోలి రోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత తెలంగాణ తల్లి శక్తిస్వరూపిణిగా పూజించబడే శ్రీ జగదంబిక ఎల్లమ్మ తల్లిని భక్తిపూర్వకంగా దర్శించికుని,అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించి తెలంగాణ సాంప్రదాయాల మహిమను మరోసారి చాటి చెప్పారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామ సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా గజపూలమాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సామ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత తెలంగాణ మహిళా శక్తికి నిలువెత్తు రూపమైన కవిత నూతన తరం కోసం సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే విధంగా భక్తి,సేవ,నాయకత్వం అన్నీ కలగలిసిన రూపంగా నిలుస్తున్నారు.

# నర్సింహారెడ్డి అకాల మృతి..





**రామంతాపూర్ చెందిన నర్సింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూన్ 26 (సూర్యరేఖ)** రామంతాపూర్ శ్రీరామణపురంకాలనీ మాజీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి బుధవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.నర్సింహారెడ్డి మృతి కాలనీకి తీరని లోటు అన్నారు. శ్రీరామణపురంకి నర్సింహారెడ్డి చేసిన సేవలు గుర్తు చేశారు.ఆయన కాలనీ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వారిని గుర్తు చేశారు.

# చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి,జూన్26(సూర్యరేఖ)**గురువారం జిల్లా సంక్షేమ శాఖ,పోలీస్,మద్య నిషేధ ఆబ్కారీశాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్,జిల్లా జడ్జి వరప్రసాద్ సివిల్ జడ్జి నగరాని,అదనపు ఎస్పి నరసింహారెడ్డి,అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి,జిల్లా మద్య నిషేద,ఆబ్కారీ అధికారి బి.హనుమంతరావు,జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల,కామారెడ్డి ఆర్డీవో వీణ కామారెడ్డి డిఇఓ రాజు,కామరెడ్డి,తాహసిల్దార్ జనార్దన్,జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,తో కలిసి సిఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించడం జరిగింది.విద్యార్థులు,అంగన్వాడి టీచర్లు,పోలిస్ సిబ్బంది ఆశా వర్కర్లు,మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా సి.ఎస్.ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు,మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు.నేటి యువత రేపటి భావి భారత పౌరులని,వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. యువత డ్రగ్స్ తో పాటు గుట్కా గంజాయి మాదక ద్రవ్యాలు,సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని,చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం,క్రమశిక్షణ చాలా కీలకమని,వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని,మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని,ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని,అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు.నేటి యువతరం డ్రగ్స్ వాడడం ఇతరులను వాడనీయం,అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని,సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వరప్రసాద్ మాట్లాడుతూ...చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే మా దృష్టికి తీసుకునిరావలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.అలాగే టోల్ ఫ్రీ నెంబర్, 1908, 1933,1446,లకు కాల్ చేసి సమాచారం ఇవ్వమని పేర్కొన్నారు.తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్,ఎక్సైజ్ శాఖ అధికారులు,జిల్లా సంక్షేమశాఖ ఆధికారులు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి





## నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**ఉప్పల్,జూన్26(సూర్యరేఖ)** రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అధికారులకు సూచించారు.రూ.25 లక్షల వ్యయంతో ఇందిరానగర్ లోని మసీదు వీధి,చర్చి వీధిలలో కొత్తగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ గురువారం పర్యవేక్షించడం జరిగింది.చాలా కాలం వేచి ఉన్న తర్వాత ఈ రెండు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్లు కూడా వేయిస్తున్నందుకు స్థానిక బస్తీ వాసులు కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఇందిరానగర్ లోని అన్ని వీధులు దాదాపుగా భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేసి సిమెంట్ రోడ్లు కూడా వేయించడం జరిగిందని తెలియజేశారు.ఇంద్రానగర్ మొదటి లెఫ్ట్ వీధి అలాగే ఇందిరానగర్ స్టార్టింగ్ లో పాడైన రోడ్డు స్థానంలో కూడా కొత్త సిమెంటు రోడ్లు తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,విఠల్ యాదవ్,కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్,గ్యాస్ బై ఆమీర్ జాకీర్ జానీ అహ్మద్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో పట్టుకున్న రెండు ట్రాక్టర్ల ఇసుక వేలం..

**రూ.3200 వేల ఇసుక వేలం..**

**బెల్లంపల్లి పట్టణంకు చెందిన సిరికొండ సుస్మిత్ కైవసం..**



**బెల్లంపల్లి,జూన్26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ లను ఎస్ఐ మహేందర్ పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించారు,పోలీస్ స్టేషన్ తరలించిన ఇసుకను గురువారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ రమేష్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. పట్టుకున్న రెండు ట్రాక్టర్ల ఇసుకను వేలం పాటలో రూ.3200 వేలకు బెల్లంపల్లి పట్టణం కు చెందిన సిరికొండ సుస్మిత్ కైవసం చేసుకున్నారని ఆర్ఐ రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢమాసం ప్రారంభం నేపథ్యంలో ప్రముఖులకు సన్మానం..



**రాజేంద్రనగర్,జూన్26(సూర్యరేఖ)** ఆషాఢమాసం బోనాలను ఘనంగా నిర్వహించేలా చొరవ తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ,లు అన్నారు.ఆషాఢమాసం ప్రారంభాన్ని పురస్కరించుకొని తెలంగాణ గోల్కొండ బోనాల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గోల్కొండ ఎల్లమ్మ తల్లి జగదాంబ తల్లిదర్శనం కోసం వచ్చే భక్తులకు స్వాగతం పలుకుతూ రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ,లకు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతీ సంవత్సరం కుమ్మరి కులం వారు అమ్మ వారికి ఆషాఢ మాసం మొదటి బోనం సమర్పించాలని తెలిపారు.అమ్మవారి దర్శనం అనంతరం భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు విజయకుమార్,ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,నెల్లుట్ల జగన్,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే పుప్పాలగూడ మాజీ సర్పంచ్ అరెస్ట్.

**మండిపడిన బీఆర్ఎస్ శ్రేణులు**



**మణికొండ,జూన్26(సూర్యరేఖ)** పుప్పాలగూడ మాజీ సర్పంచ్ సునీత రాజ్ కుమార్ ను కక్షపూరితంగా అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ...ఈ అరెస్టు పూర్తిగా రాజకీయ కక్షతో జరిగిందని మండిపడ్డారు.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న కక్ష పూరిత రాజకీయాలు పుప్పాలగూడ,మణికొండ మునిసిపాలిటి పరిధిలోకి చేరి నాంది పలికాయని అనడానికి ఈ సంఘటన నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ స్థానిక నేతలు తెలిపారు.గడిచిన 5 సంవత్సరాలలో మణికొండ పురపాలక సంఘం మాత్రం కాంగ్రెస్,బీజేపీ కూటమి కలసికట్టుగా ఏలుబడి చేసిన విషయం జగమెరిగిన సత్యమని అన్నారు.కాగా,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కక్షపూరిత రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా కేవలం ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో త్రొక్కి ప్రజా ప్రయోగాలను కాలరాస్తు అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ వికృత క్రీడను చూస్తూ ఆనందపడుతున్నారన్నారు.ఆ క్రియలను ప్రోత్సహిస్తున్న వారిని బీఆర్ఎస్ పార్టీ గులాబీ దళ సైనికులుగా తప్పకుండా ఎదిరిస్తామని,రాబోయే కాలంలో కేసులకు భయపడకుండా ముందుకు సాగుతామని అన్నారు. అధికార పార్టీల అడుగులకు మడుగులు వత్తే అధికారులకు చర్యలు తప్పకుండా తమ సత్తా ఏమిటో చూపిస్తామని బిఆర్ఎస్ శ్రేణులు తెలిపారు.

# మాదకద్రవ్యాల మాయలో పడబోమని ప్రతిజ్ఞ చేసిన ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు,ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు






ఉప్పల్,జూన్26 (సూర్యరేఖ) అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. ప్రభుత్వ డిగ్రీకళాశాల ఉప్పల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులతో మాదకద్రవ్య వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ ఎన్ఎస్ఎస్ పిఒ.జె.విశ్వనాథ్ కుమార్,ఎడిసి కమిటీ సమన్వయ కర్త డా.ఆర్ చంద్రసాగర్ ఎడిసి సభ్యులు -జె.విశ్వనాథ్ కుమార్, పివిజయ్ కుమార్ డా.వి.శ్రీనివాస రావు, అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ డా.ఎస్ రాజశ్రీ డా.జి.తిరుపతయ్య కె.గీత, డా.ఎస్.యమున, కె.అరుణ సూర్య సాయిలు దామోదర్ రెడ్డి,పుష్ప, షకీలా పాటు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్,ఎడిసి కమిటీ సమన్వయ కర్త డా.ఆర్ చంద్రసాగర్,58 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సినీ హీరోలు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొంటున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడానికి తరలివెళ్లారు.

# మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్






హైదరాబాద్,జూన్26(సూర్యరేఖ) బీసీల చైతన్య లక్ష ఆశయమే (మాస్) ల్యన ఆలోచన సాధన సమితి ఆవిర్భావానికి పునాది అని మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అన్నారు, రాష్ట్ర కార్యాలయంలో వారి చేతుల మీదుగా మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్ ని నియమించారు.అనంతరం బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ...బీసీలంతే ఒక్కతాటిపైకి రావాలని,ఎక్కడ అవకాశం వస్తే అక్కడ బీసీ ఐక్యతను కులాలుగా విభజింప బడి ఉన్నారని,కుల మత్తులో ఉన్నారనే అపోహలు ఉన్నాయని ఆయన అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో బీసీలంతా సమష్టిగా ఉండి ఒక్కటై ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.బీసీలంతా ఐక్యమైతే భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందని,బీసీల ఐక్యత కోసం సామాజిక, సాంస్కృతిక రాజ్యాధికారం సాధించడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.అంబేద్కర్ పూలే ఆలోచన విధానాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగుతూ బీసీలా ఐక్యత కోసం నిరంతరం పరితపిస్తూ పదిమందికి సహాయం చేయాలన్నదే మన ఆలోచన సాధన సమితి ఆలోచన విధానాలన్నారు.అలాగే రాష్ట్రంలో బీసీల వాణి ప్రతిధ్వనితో విజృంభించేలా వినిపిస్తూ అభివృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు విద్యావేత్తలు, మేధావులు,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్,జూన్26 (సూర్యరేఖ) మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని నరసింహనగర్ కాలనీలో షణ్ముఖ రెసిడెన్సి దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనే జీ నిర్మాణ పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండా రపు శ్రీనివాస్‌రెడ్డి,లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలకు సంబంధించి సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మంచినీటి సమస్యలు,విద్యుత్ సమస్యలు, ఇతరత్రా మౌలిక సదుపాయాల విషయమై ఎలాంటి అవసరమైన ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గం ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతామ ని తెలిపారు. నరసింహనగర్ కాలనీలో సమస్య ఈ నిర్మాణంతో తీరబోతుందని తెలిపారు. అలాగే స్థానిక ప్రజల రోజువారి కార్యక్రమాలకు ఇబ్బం దులు కలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిర్మాణ పనులు జరిగేలా చూడాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసిం హగౌడ్,భానుచి రాకేష్, వేణుగౌడ్,రంగు ప్రసాద్ వెంకటేష్ సంజయ్ బలవేని రాజు శ్యామ్ విజయ్ నిసార్ అహ్మద్ గోరి,సంజయ్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదల తొలగింపు..



నిజాంపేట,జూన్26(సూర్యరేఖ) మండల పరిధిలోని నందిగామ నుండి బచ్చురాజ్ పల్లికి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పొదువున ఉన్న ముళ్ల పొదలను గురువారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నందిగామ నుండి బచ్చురాజు పల్లికి వెళ్లే వాహనదారులు ప్రయాణికులకు ఈ ముళ్ళ పొదలతో ఇబ్బందులు గురవుతున్నారని జెసిబి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు సత్యం,మహంకాళి నరేష్ గంగాభి రామచంద్రం రాజు నక్క లింగం, మహంకాళి లింగం మహేష్ నాగరాజు,నక్కరాజు, దుర్గోల్ల లింగం,దాకోల్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అల్టీమేటంతో దిగి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి




రాజేంద్రనగర్,జూన్26(సూర్యరేఖ)బీఆర్ఎస్ పార్టీ అల్టీమేటానికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు.గురువారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణలో అన్ని జిల్లాలలో రైతుబంధువేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం శంషాబాద్ మండలాలతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఎందుకు రైతుబంధు వేయలేదని మండిపడ్డారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న వ్యవసాయ రైతులకు 12 గంటల లోపల రైతుబంధు వేయకుంటే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తానని చెప్పిన 12 గంటల లోపుని 50 శాతం రైతులకు రైతు బంధు వేయడం జరిగిందని తెలిపారు.మిగతా వారికి సైతం రైతుబంధును బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతు బంధువు వేయాలని కోరారు.లేకుంటే త్వరలోనే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని కార్తీక్ రెడ్డి వివరించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదని పేదలను దోచుకునే పాలన అన్నారు.రైతు భరోసా,ఆరు గ్యారంటీలు,420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు.కార్తీక్ రెడ్డితో పాటు మైలార్ దేవులపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,గెల్లు శ్రీనివాస్,నోముల రాముయాదవ్ పాల్గొన్నారు.

## పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్..

పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి..
స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతాం..
నిజాంపేట మండల బీఆర్ఎస్ శ్రేణులు



నిజాంపేట,జూన్26(సూర్యరేఖ)గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుభిక్షంగా ఉన్నారని నిజాంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి తెలంగాణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.6 గ్యారంటీలను అమలు చేయక ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చినటువంటి గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్ పోయడానికి డబ్బులు లేని పరిస్థితి నెలకొందన్నారు.గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకుండా కెసిఆర్ పై రేవంత్ రెడ్డి,విమర్శలు చేయడానికి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.కెసిఆర్ కట్టినటువంటి కాళేశ్వరం,కొండ పోచమ్మ,మల్లన్న సాగర్ ప్రాజెక్టు,లనుండి కాలువల నీళ్లు రైతులకు అందించడం విషయంలో విఫలమయ్యారని అన్నారు.రైతులు పంటల సమయంలో వేయాల్సిన రైతు భరోసా నిధులు స్థానిక ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ పార్టీని ఎండగడతామన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే మొగ్గు చూపుతున్నారని,స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్ ఆకుల మహేష్,వెంకట స్వామిగౌడ్,నాయిని మహేష్ లక్ష్మణ్,ఫాజిల్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం ఎస్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం..



కొల్చారం,జూన్ 26(సూర్యరేఖ) గురువారం మండల కేంద్రమైన కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు పొగాకు,ఆల్కహోల్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారి కుటుంబముతో పాటు సమాజంలో శాంతి భద్రతలు దెబ్బతింటాయని ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు తదితరులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి







**రంగారెడ్డి జిల్లాలో లక్ష చెట్లు నాటేందుకు చొరవ..**
**భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**
**పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూన్26(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో గగన్ పహాడ్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు బుక్క వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ...దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు మాకే నామ్ పే ఏక్ పేడులో భాగంగా జిల్లాలో లక్ష చెట్లు నాటే కార్యక్రమం పెట్టుకోవడం జరిగిందన్నారు.ఇప్పటికే దాదాపు 74 వేల చెట్లు జిల్లా మొత్తం నాటడం జరిగిందన్నారు.అనుకున్న ప్రకారం లక్ష చెట్లు నాటే దాంట్లో ప్రతి కార్యకర్త మొక్కలు నాటాలని అన్నారు.మొక్కలు నాటుదాం. పర్యావరణాన్ని రక్షిద్దాం,చెట్లు ప్రగతికి మెట్లు అంటూ తెలిపారు.భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.మన పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.మొక్కలు పెంచడంతో వర్షాలు, పరిశుభ్రత స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చద నం స్వచ్ఛమైన వాతావరణం అందించినవాళ్లమవు తామన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ మేరకు అందరూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి వై.శ్రీధర్,అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కడెం సుధాకర్,రాష్ట్ర మజ్దూర్ సెల్ కార్యవర్గం సభ్యులు అడికే రాజు,పార్లమెంట్ దళిత మోర్చా ఇంచార్జ్ జోగి రవి,జయానంద్ రెడ్డి,జిల్లా కార్యవర్గం సభ్యులు సాబాద విజయ్ కుమార్,జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ గుప్తా,జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి సంతోష్ గౌడ్,అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనరు బొమ్మరాజు నరసింహ అత్తాపూర్ ప్రెసిడెంట్ సుల్గే వెంకటేష్,సీనియర్ నాయకులు అంజి కొండల నర్సు రెడ్డి,జే నగేష్,వల్లరి శ్రీనివాస్,జేఎం శ్రీనివాస్ రాములు యాదవ్,శంకర్,జోగు విజయ్ ప్రేమ్, నందు,డి వేణు కుమార్,డివిజన్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రామారావు,గురుమా గణేష్, రాఘ్వేందర్ రెడ్డి,శరణ్,చోటు బీజేపీ కార్యకర్తలు పాల్గొని 300 లకు పైగా చెట్లు నాటారు.

# విషజ్వరాల భారీన పడకుండా చర్యలు





**పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి..**
**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్**
**డాక్టర్ కె. రవికుమార్**

**రాజేంద్రనగర్,జూన్26(సూర్యరేఖ)** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ అన్నారు. గురువారం సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ వార్డు,చింతల్‌మెట్ క్రాస్ రోడ్డులో ఎంటమాలజీ విభాగం ఆశావర్కర్లతో సమావేశం నిర్వ హించారు. అనంతరం చేపడు తున్న పారిశుధ్య పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షా నేపథ్యంలో మున్సిపల్ యంత్రాంగం ద్వారా ప్రతి వార్డులో డయేరియా,మలేరియా,విష జ్వరాలు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని తెలిపారు.ప్రత్యేక బృందాల ద్వారా ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నా మన్నారు. స్థానికంగా విషజ్వరాలను అరికట్టేందు కు మున్సిపల్ సిబ్బంది పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి





**మొక్కలు నాటితే భవిష్యత్తు పచ్చగా ఉంటుంది..**
**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ పిలుపు**

**రాజేంద్రనగర్,జూన్26(సూర్యరేఖ)**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా బుద్వేల్ శ్రీభక్త వీరాంజనేయ దేవాలయం ఏటి పక్కన న్యూ గ్రీన్ సిటీ దగ్గర మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజభూపాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని మోడీ గత 11 సంవత్సరాల్లో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.మోడీ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పటికీ విశ్వసిస్తున్నారని తెలిపారు.ఆక్సిజన్ పెరగాలంటే మొక్కలు నాటాలని, ప్రతీఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెంచి పెద్ద చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మొక్కలు పెంచడంతో వర్షాలు పరిశుభ్రత,స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించినవాళ్లమవుతామన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,మేకల వనిత రెడ్డి మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్,బొక్క బాల్ రెడ్డి సత్యనారాయణ ముదిరాజ్,కోరని సదానంద్,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,షాబాద్ విజయ్,కోరని క్రాంతి ,బాబు రావు,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ,రజిని కాంత్,మల్లేష్ చారి వెంకటేష్ రాఘవేంద్ర చారి గుంటిరాజకుమార్ తిరుమలేష్ రజిని గుప్త, మాగాణి శివ,పద్మావతి,పవన్ రాజ్ రాకేషగౌడ్ ప్రకాష్ నాయక్ విజయ్ యాదవ్ తుంగ ఇంద్రా రెడ్డి,సరిత రెడ్డి,సాయి,రాజశేఖర్ రెడ్డి పవన్,పి సుధాకర్ రెడ్డి,వంశీ నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు

**షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,జూన్26(సూర్య రేఖ)** కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మాచారెడ్డి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ,ఏఐసీసీ సెక్రటరీ విష్ణు నాథన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్,అబ్జర్వేర్ లు కత్తి వెంకట స్వామి,సత్యనారాయణ గౌడ్,వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు.9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించి రికార్డు సాధించిందని అన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇల్లు నిర్మిస్తున్నామన్నారు.పెద్దలు తినే సన్న బియ్యం పేదలకు అందించి వారికి కడుపు నింపుతున్న ప్రభుత్వమని వ్యాఖ్యానించారు.చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో కొత్త పాత నాయకులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తామన్నారు.క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు,మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షుడు నౌ సి లాల్ నాయక్,కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావుతోపాటు కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేస్తా

**-ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్**



**ఉప్పల్,జూన్26(సూర్య రేఖ)** ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి ప్రజల సమస్యకు పరిష్కారం చూపాలని బీజేపీ ఉప్పల్ అధ్యక్షులు మార్నేని ఫనీంద్ర అన్నారు. సౌత్ స్వరూపనగర్ కాలనీ నివాసి శివ,బాలరాజ్ ల ఫిర్యాదు మేరకు వారి ఇంటి గేట్ రాంప్ మధ్యలో ఎలక్ట్రిక్ స్థంభం ఉందని,గత 15 సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్నామని ఎవరు పటించుకోవట్లేదని అన్నారు.ఎన్నో సార్లు మా ఇంట్లోవాళ్లకి దెబ్బలు తగిలి ఒకసారి కాలుకూడా విరిగిందన్నారు.ఈ విషయమై సుపేరెండెంట్ ఇంజినీర్ ప్రతిమను కలిసి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఉప్పల్ అధ్యక్షులు మార్నేని ఫనీంద్ర కోరగా 15 రోజుల వ్యవధిలో పోల్ షిఫ్ట్ చేశారు.ఈ సందర్బంగా ఫనీంద్ర మాట్లాడుతూ..ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ జి,డివిజన్ ప్రధాన కార్యదర్శితీగ విట్టల్ రావు,ఉపాధ్యక్షురాలు నామ అనిత,కోశాధికారి దువల రమేష్,కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీధరుగుప్తా,అంజిరెడ్డి,శివ,బాలరాజ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన కార్పొరేట్ జిఎం నారాయణ రావ్



**మందమర్రి,జూన్26(సూర్య రేఖ)** సింగరేణి కార్పొరేట్ కార్యాలయంలో జిఎం (ఆర్ అండ్ డి)గా విధులు నిర్వహిస్తున్న నారాయణరావు గురువారం ఏరియాను సందర్శించారు.ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనను ఏరియా జిఎం జి దేవేందర్ ఘన స్వాగతం పలికారు.ఈ నెల 30 న పదవీ విరమణ పొందనున్న ఆయనను జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం మాట్లాడుతూ..సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి అధికారికి పదవీ విరమణ తప్పదని అన్నారు.పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు.సింగరేణిలో అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఎస్ఇ ఐఈడి కె కిరణ్ కుమార్,డీజీఎం ఎఫ్ ఎ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్,పర్చేస్ అధికారి బాబు,అటవీ అధికారి రమణారెడ్డి, మందమర్రి ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి మాదకద్రవ్యాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ





**డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి..**
**నిజాంపేట ఎస్ఐ రాజేష్**


**నిజాంపేట,జూన్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ...డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలన్నారు. వృధా చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రుల పర్యవేక్షించాలని అప్పుడే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని తెలిపారు. గంజాయి మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు.యువత మత్తుకు బానిసై వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని గంజాయి,సిగరెట్,డ్రగ్స్, కొకైన్ డైజోఫాం,లాంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం మత్తు పదార్థాల నియత్రించాలని గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,హై స్కూల్ ఇన్చార్జి ప్రధానో ఉపాధ్యాయులు మహేందర్, ఐసిడిసి లక్ష్మి, ఉపాధ్యాయులు రమేష్ వెంకటస్వామి శ్రీనివాస్ చారి వందన దేవయ్య ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు రేణుక, దుర్గేశ్వరి మణెమ్మ గ్రామస్తులు సిద్ధరామరెడ్డి, నాయిని వెంకటేశం,తిరుపతి గౌడ్,చీకోటి వెంకటేశం మహేష్ తిరుపతి,వినయ్ గౌడ్,నవీన్ గౌడ్ బాగులు గౌడ్ సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడకం పెను ప్రమాదం..

## డ్రగ్స్ కు బానిసవుతున్న యువత..

## కుటుంబం విధ్వంసం..కుటుంబాలలో కలహాలు

## ముగిసిన డ్రగ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..









మత్తు గమ్మత్తు..అది మనిషిని మైమరిపిస్తుంది. ఒకప్పుడు బాధ కలిగితే మనసును బుజ్జగించడానికి మందు తాగేవారు.సంతోషం వచ్చినా..దుఃఖం కలిగినా తాగేస్తున్నారు.ఇప్పుడు ప్రపంచంలో మద్యానికి అప్‌డేషన్ వర్షన్ డ్రగ్స్.చిత్రపరిశ్రమలో కొందరు డ్రగ్స్ మాఫియా విషకౌగిలిలోకి వెళ్లిపోయారు.రేవ్ పార్టీలు పెట్టేయడం ట్రెండ్ అయిపోయింది.ఇంతలా మత్తులో జోగడం.. ప్రపంచానికి పెనువిపత్తే !అందులోనూ శక్తివంతమైన యువత ఈ మత్తు ప్రపంచంలో ఊగుతుంటే నష్టమేగా !అందుకే మత్తు వదలాలి..వదిలించాలి.. జూన్ 26వ తేదీన 'అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా "సూర్యరేఖ" ప్రత్యేక కథనం..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(సూర్యరేఖ)** నేడు యువత,ప్రత్యేకంగా కొందరు సెలబ్రిటీస్ మత్తు ప్రపంచంలో ఓలలాడుతున్నారు.డ్రగ్స్ ఒకసారి శరీరంలోకి ఎంటరయ్యాక..వారికి కనపడేది మత్తు ప్రపంచమే.బడిపిల్లలకు సైతం డ్రగ్స్ చాక్లెట్స్ రూపంలో చేరువ చేస్తున్న దారుణమైన స్థితిలో నేడు ఉన్నాం.పసితనం ఈ మత్తు పదార్థాలతో వసివాడిపోతోంది.ఈ దారుణాలను అరికట్టాలంటే పగడ్బందీ చర్యలు అత్యవసరం.

**-నాడు టాలీవుడ్‌లో కలకలం..**

ఒక్కసారి గతంలోకి తొంగి చూస్తే..అది 2017 టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం రేగింది.ఒక డ్రగ్స్ రాకెట్ ముఠాను పట్టుకుంటే..వారెవరికి సప్లయి చేస్తున్నారనేది అన్నీ విచారణలో వెల్లడయ్యాయి. అప్పుడు పూరీ జగన్నాథ్,ఛార్మి,ముమైత్ ఖాన్, రవితేజ ఇంకా బుల్లి బుల్లి తారల పేర్లు చాలానే ముందుకు వచ్చాయి.అంటే టాలీవుడ్‌లోనూ పార్టీలు జరుగుతాయి..అక్కడా డ్రగ్స్ వాడతారనే విషయం అప్పుడే లోకానికి తెలిసింది.ఇక్కడ రాజకీయ సర్దుబాటు జరిగింది.బడాబాబుల పేర్లు బట్టబయలు కావడం..వారంతా పాలకులని వేడుకుని..భారీగా చెల్లింపులు చదివించి,తమ పిల్లలను బయటపడేలా చేసుకున్నారు.ఆ కేసును పట్టుదలగా ఇన్వెస్టిగేట్ చేసిన అకున్ సబర్వాల్ ఏమైపోయారో కూడా చూశాం.ఈ సందర్భంగానే స్కూల్ పిల్లలకూ ఈ డ్రగ్స్ చాక్లెట్స్ రూపంలో చేరవేస్తున్నారన్న విషయం వెలుగులోకి వచ్చింది.

**-బెంగళూరు రేవ్ పార్టీ...**

బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఓఫాం హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీలో ఐదుగురిని పోలీసులు నిందితులుగా చేర్చిన విషయం తెలిసిందే.అయితే రేవ్ పార్టీలో కీలక సూత్రధారి విజయవాడ వాసి లంకపల్లి వాసుగా పోలీసులు గుర్తించారు. విజయవాడలోనూ అతిపెద్ద బుకీల నెట్‌వర్క్‌ను వాసు విస్తరించాడు.పైకి మాత్రం వ్యాపారం,ఫార్మా రంగాల పేర్లను ఉపయోగించుకుంటున్నాడని,డీజీపీ కార్యాలయంలో కొంత మంది అధికారుల పేర్లను వాసు ఉపయోగించుకున్నట్లు పోలీసులు గుర్తించారు.బెట్టింగ్‌లతో పాటు డ్రగ్స్ వ్యవహారంలోనూ వాసు కీలక సూత్రధారి. ఇందులో సినీనటి హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పుడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం..విచారణకు హాజరుకావాలని ఆదేశించారు.

**-ఎందుకు అడిక్ట్ అవుతున్నారు.?**

అసలు సెలబ్రిటీస్ ఎందుకు ఈ డ్రగ్స్ ఉచ్చులో పడుతున్నారు.?దీనికి బాలీవుడ్,టాలీవుడ్ అని తేడా లేకుండా ఎలా దీనికి అడిక్ట్ అవుతున్నారు.? ఇవే ప్రశ్నలు వేధిస్తున్నాయి. ఎందుకంటే మామూలుగా అయితే..ఎవడైనా బాధలో ఉంటే మందు తాగుతాడు.అలా బానిసైపోయి..అదే బాగుందనుకుని కంటిన్యూ చేస్తాడు.చివరకు ఆరోగ్యం పాడై..శాశ్వతంగా దూరమవుతాడు.ఇది మనకు ఎప్పటి నుంచో తెలిసిన కాన్సెప్ట్.కానీ ఇప్పుడు మనం పరిశీలిస్తే..బాధే కాదు..ఆనందం వచ్చినా మందు తాగుతున్నారు.అసలు నలుగురు కలిస్తే చాలు మందు కొట్టడం చేస్తున్నారు.

**-గుర్తించడమెలా.?**

యుక్త వయస్కులు,చిన్న పిల్లలు మాదక ద్రవ్యాల బారిన పడటం ఆందోళన కలిగించే విషయమని వైద్య నిపుణులు చెప్తున్నారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల ఆకలి తగ్గిపోతుంది.నిద్ర పట్టదు.అల్సర్లు,క్రామ్ప్స్ వస్తాయి.జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది.నిద్రలో సమస్యలు,మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్,అందరితో పోట్లాటలు చేస్తారు. చేతులు,కాళ్ళు వణకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.జుట్టు ఎండిపోతుంది,వయసు మీరిపోయినట్లు కనిపిస్తారు.మాటలో తడబాటు కలుగుతుంది.కళ్ల కింద నల్లని వలయాలు ఏర్పడతాయి.కొంత మంది డ్రగ్స్ కొనుక్కోవడం కోసం దొంగతనాలు చేయడమూ మొదలుపెడతారని నిపుణులు చెప్తున్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల నిజమైన ఆనందాన్ని కోల్పోవడం, వాటిని సంపాదించడం కోసం సమయాన్ని వినియోగించడం కోపంగా,దురుసుగా ప్రవర్తించడం, వాటి ప్రభావంలో ప్రమాదాలకు గురి కావడం లాంటివీ జరుగుతూ ఉంటుంది.కొంత మందికి ఫిట్స్ కూడా వస్తాయని వైద్య నిపుణులు చెప్తున్నారు. మాదకద్రవ్యాలు తీసుకునే వారికి ఆత్మహత్య చేసుకునే ముప్పు కూడా ఉంటుందని తెలిపారు. ఇంజెక్షన్ల ద్వారా హెచ్ఐవి లాంటి ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. గంజాయి లాంటివి తీసుకునేటప్పుడు స్కిజోఫ్రెనియాలాంటి తీవ్రమైన మానసిక సమస్యలు కనిపించడంతో పాటు మూడ్‌లో మార్పులు,మానసిక ఒత్తిడి,ఆందోళన కలుగుతాయి.ఇవి నరాలను ఉద్రేకపరిచి గుండె కొట్టుకునే వేగాన్ని పెంచుతాయి.దీని వల్ల గుండె పోటు వచ్చే అవకాశముందని అంటున్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా సన్మానం



**మందమర్రి,జూన్26(సూర్య రేఖ)** సింగరేణి ఏరియా ఫారెస్ట్ మేనేజర్ గా విధులు నిర్వహించి బదిలీపై కొత్తగూడెం వెళ్తున్న ఆర్ రమణారెడ్డిని ఏరియా జిఎం జి దేవేందర్ ఘనంగా సన్మానించారు.ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సన్మాన వేడుకలో జిఎం మాట్లాడుతూ..సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు బదిలీలు సహజమని అధికారులు తమ పని చేసిన ప్రదేశాల్లో కార్మికులు అధికారుల ఆదరాభిమానాలు పొందాలని కోరారు.ఫారెస్ట్ అధికారిగా ఏరియాకు అందించిన సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,మందమరి ఏరియా హెచ్ఓడిలు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజి 151 వ జయంతి వేడుకలు



**మందమర్రి,జూన్26(సూర్య రేఖ)**ఛత్రపతి శివాజీ సాహు మహారాజ్ 151 వ జయంతి వేడుకలను పట్టణంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పాత బస్టాండ్ జయశంకర్ చౌరాస్తాలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్,వీహెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ..దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు.ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మతమార్పిడి కొనసాగు తున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై చత్రపతి శివాజీ చూపిన చొరవతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు.శివాజీ ధైర్య సాహసాలు పోరాట ఘట్టాలను గుర్తు చేసుకున్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎస్సీ,ఎస్టీ,బీసీ ముస్లిం మైనారిటీలు ఐక్యంగా ఏర్పడి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు రామటెంకి దుర్గారాజ్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గజెల్లి లక్ష్మణ్,పలు సంఘాల నాయకులు దాసరి రామన్న,ఎడ్ల శంకర్,లయోలా కుమార్,సాధుల విద్యాసాగర్,పాత వీరస్వామి,అంబేద్కర్ సంఘం నాయకులు నారా లింగయ్య,ఏ సత్యనారాయణ,తాళ్లపల్లి బాల రాజ్,మామిడి పాపన్న,గుడికందుల సమ్మన్న,దొరిశెట్టి రామన్న ఉదయ రాజ్,నోముల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ కోసం రైతులు ఈ కేవైసీ చేసుకోవాలి..



**రామాయంపేట,జూన్26(సూర్య రేఖ)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబడిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధులలో భాగంగా రామాయంపేట మండల వ్యాప్తంగా 2019 జనవరి 31 లోపు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి పిఎం కిసాన్ సమ్మన్ నిధికి సంబంధించిన నిధులు ఇప్పటి వరకు19 విడతలుగా రూ.2000 చొప్పున డబ్బులు రైతులకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయబడుతున్నాయని మండల వ్యవసాయ సంచాల కులు రాజ్ నారాయణ అన్నారు.రామాయంపేట మండల వ్యాప్తంగా 6,180 మంది రైతులకు పిఎం కిసాన్ సంబంధించిన నిధులు అందుతున్నాయన్నారు.ఇందులో ప్రతి సంవత్సరం ఐదు శాతం రైతులను తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా 2022-23 సంవత్సరానికి గాను 245 మంది రైతులు,2023-24 సంవత్సరానికి గాను 256 మంది రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు.ఇందుకుగాను రైతులు తమ ఆధార్ కార్డు ఖాతా వివరా లను అందజేసి వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక మైన పిఎం కిసాన్ యాప్ నందు ఫోటో దిగవల్సి ఉంటుందన్నారు. కావున వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి కలిసి ఈకేవైసీ చేయిం చుకోవాలన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ఆవరణలో పలు రైతులకు సంబంధించిన రైతుల ఈకేవైసీలో భాగంగా ఫోటో తీసే విధానాన్ని పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య విస్తీర్ణ అధికారులు సాయికృష్ణ శ్రీనివాస్,సందీప్ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

# బ్రోకర్ల ద్వారా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలపై విచారణ జరుపుతున్నాం





-రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్

**ఉప్పల్,జూన్26(సూర్య రేఖ):**ఉప్పల్ ఆర్టీఓపై వివిధ రకాల కంప్లైంట్స్ రావడం జరిగిందని రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. బ్రోకర్ల ద్వారా అవినీతికి పాల్పడుతున్నారని తమకు వివిధ రకాలుగా కంప్లైంట్స్ రావడంతో పై అధికారుల సూచనల మేరకు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ తనిఖీలు సుమారు 12.30 నుండి ఇన్స్పెక్టర్లు,స్టాఫ్ తో కొనసాగుతుందని,ఈ తనిఖీల్లో ఏడు మంది బ్రోకర్లు ఏజెంట్లుగా వ్యవహరిస్తూ మిగతా వారి లైసెన్సులకు,ఆర్సీల కోసం పైరవీలు చేయడం గమనించినట్లు వెల్లడించారు.వారిని కూడా విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు.స్టాఫ్ వద్ద కూడా ఏమైనా డబ్బులు ఉన్నాయా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు.ఈ తనిఖీలను రెండు గంటలపాటు నిర్వహించామని,పూర్తి విచారణ ఇంకా కొనసాగుతుందని,ఏజెంట్ల వద్ద సుమారుగా రూ.3400 రూపాయలు ఉన్నాయన్నారు.వారి ఫోన్ లలో కూడా కొంత సమాచారం ఉందని,పూర్తి విచారణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు.

# తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉచిత ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ పై ఐఐటి బాంబే వర్క్‌షాప్







**హార్టికల్చర్‌లో ఐటీ,ఐసిటి రిమోట్ సెన్సింగ్,జిఐఎస్ మార్గాలను అన్వేషించాలి..**

**ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్ 27(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్‌లోని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం హార్టికల్చర్ పై ఉచిత ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ పై వర్క్‌షాప్ నిర్వహించబడింది.తర్వాత హార్టికల్చర్ కోసం ఉచిత ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ సాఫ్ట్‌వేర్ యొక్క అధునాతన అనువర్తనాలపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం హార్టికల్చర్‌లో ఐటీ,ఐసిటి రిమోట్ సెన్సింగ్, జిఐఎస్ మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం సహకార పరిశోధన, విద్యార్థి-కేంద్రీకృత ఇంటర్న్‌షిప్ మొదలైన అవకాశాలను ముఖ్యంగా ఓపెన్ సోర్స్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ రీసెర్చ్ (జిఐఎస్) డొమైన్‌లో అన్వేషిస్తోందని వైస్ ఛాన్సలర్ అన్నారు.ఐఐటి బాంబేలోని ఫోస్సీ జిఐఎస్ (నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ త్రూఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ)జాతీయ సమన్వయకర్త డాక్టర్ మొహమ్మద్ కాసిం ఖాన్,ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్, అందుబాటులో ఉన్న మార్గాలపై నవీకరణలతో కూడిన కీలక ఉపన్యాసం ఇచ్చారు.కార్యాచరణ దశలు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ నిర్మాణం, అధ్యాపకులు విద్యా పరిశ్రమలలోని సంస్థలకు శిక్షణ అవకాశాలు ఉద్యానవన పరిశోధన మ్యాపింగ్ వనరుల కోసం ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంపై ఆయన మాట్లాడారు.ఫోస్సీ జిఐఎస్ ప్రాజెక్ట్ ఐఐటి బాంబే అర్హులైన విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన రిమోట్ ఇంటర్న్‌షిప్ కార్యాచరణను అధ్యాపకులకు నేపథ్య సెషన్‌లను అందిస్తోందని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయ కన్సల్టెంట్ డాక్టర్ వీరాంజనేయులు మాట్లాడుతూ... విద్య కోసం ఐసిటి దరఖాస్తుల అవలోకనాన్ని తెలిపారు.విద్యార్థుల కోసం సాఫ్ట్‌వేర్ ఆధారిత ఐసి టిలతో కలిపి హార్టికల్చర్ బేస్‌తో గ్రాడ్యుయేట్‌లకు మెరుగైన కెరీర్ అవకాశాలు సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని హార్టికల్చర్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్ మాట్లాడుతూ...అన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించ బడ్డాయని విద్యార్థులు అవకాశం ఉపయోగించు కోవాలని అన్నారు.ఈ సందర్భంగా, జ్యూరీ శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం'ఆస్పిరింగ్ విశ్వవిద్యాలయం' కింద ఎంపిక కాబడిందని డాక్టర్ ఖాన్ వెల్లడించారు. నేషనల్ జియోస్పేషియల్ అవార్డులలో యూనివర్సిటీ విభాగంలో జూలై 17, 2025న జరగనున్న ప్రదానోత్సవం లో విద్యాలయానికి అవార్డు ప్రధానోత్సవం జరగనుందని చెప్పారు. రాబోయే నేషనల్ జియోస్పేషియల్ హార్టికల్చర్ హ్యాకథాన్‌లో స్కల్లు నాలెడ్జ్ పార్టనర్‌గా కూడా చేరనుంది.మోజెర్లలోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగాం సైదయ్య,డాక్టర్ ఎం.శ్రీనివాస్ అశ్విన్, ప్రొఫెసర్లు,విద్యార్థులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాల కోసం డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యం





- బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్

**మందమర్రి,జూన్26(సూర్య రేఖ)** భవిష్యత్తు తరాల కోసం మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంతో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని,ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ కోరారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మందమర్రి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని ఏసీపీ రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. గంజాయి రహిత సమాజం మన అందరి బాధ్యత,డ్రగ్స్ కు నో చెప్పండి,ఆరోగ్యమే అసలైన సంపద వంటి నినాదాలతో ప్రజలను ఆకట్టుకునేలా ప్లకార్డులతో సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో మొదలైన ర్యాలీ మార్కెట్ వరకు కొనసాగింది.అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువత ప్రతిజ్ఞ చేసి,"యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా సంతకాలు చేశారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని సూచించారు.డ్రగ్స్ వినియోగంతో మెదడు,కిడ్నీలు,ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రానురాను ఆరోగ్యం క్షీణిస్తుందని శారీరక మానసికంగా ఇబ్బందులు సామాజిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు.విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం సింగరేణి జీఎం దేవేందర్ మాట్లాడుతూ..చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు అనే మహమ్మారి నుండి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుందని,తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు యాంటీ-డ్రగ్ కమిటీలకు కానీడయల్ 100,1908 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు తెలియ జేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు సింగరేణి అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...



**రామాయంపేట,జూన్26(సూర్య రేఖ)** డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామాయంపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సృజన పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలపై మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని,ముఖ్యంగా యువత ఈ వ్యసనానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.వారిని సరైన మార్గంలో నడిపించడానికి,మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని తెలిపారు.మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని,యువతను రక్షించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా ప్లేకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అంగన్‌వాడీ టీచర్లు,ఎస్.పద్మ,పల్లె దేవలక్ష్మి శోభారాణి ఎం.పద్మ జమున భాగ్యలక్ష్మి,ఓ పద్మ,ఈ రాధ,డి.పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం...



**రామాయంపేట జూన్ 26 (సూర్య రేఖ)**రామాయంపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్,రెవెన్యూశాఖ అధికారులు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ..నేడు ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనంలో పయనిస్తోందన్నారు.అలాంటి సామాజిక, మానసిక శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని,అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలన్నారు.యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందని,భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం నానాటికీ అధికమవుతున్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నప్పటికీ దేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక చోట పెద్ద ఎత్తున మత్తుపదార్థాలు పట్టుబడటం పరిపాటిగా మారిందన్నారు.ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఒకప్పుడు పట్టణాలు,నగరాలకే పరిమితమైన మత్తుపదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకిందన్నారు. మత్తు పదార్థాలు రకరకాల రూపంలో కళాశాలలు,పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయని ధూమపానం,మద్యపానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తోందన్నారు.మద్యానికి బానిసలై ఎంతోమంది తీవ్ర అనారోగ్యాల భారీన పడుతున్నారని మద్యం,డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారన్నారు.ప్రజలు మత్తుపదార్థాలు లేనిదే దైనందిన జీవితంలో ఉండలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు యువత మాదకద్ర వ్యాల వైపు మొగ్గు చూపకుండా తమ జీవితాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఎక్సైజ్, పోలీస్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చిన మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు....



**శివంపేట,జూన్26(సూర్య రేఖ).** శివ్వంపేట మండల కేంద్రంలోని 12వ వార్డు కాలనీవాసులకు నీళ్లు సరిగ్గా రాక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్ తన సొంత నిధుల నుండి రూ.20 వేలతో కొత్త బోర్ మోటర్ బిగించారు. కాలనీవాసుల నీటి సమస్యలు తీర్చారు.ఇసుగారి శ్రీనివాస్ ఉదార స్వభావానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, కాలనీవాసులు అభినందించారు.ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,మైనార్టీ నాయకులు దావూద్ భాయ్ బొడ్డు రవి,వర్రె మల్లేష్,యువ నాయకులు ఇసుగారి అరుణ్ కాలనీవాసులు వజ్జ శ్రీను ఇసుగారి భూమేష్ భిక్షపతి వెంకటేష్, మధు కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,మెతుకు మల్లేష్ ఆంజనేయులు ఆనందరావు సోనూ మాస ఆంజనేయులు సద్దం తదితరులు పాల్గొన్నారు.

# ‘బిచ్చగాడు 3’ విడుదల ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ



తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం ‘మార్గన్’ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్. అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధానమిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం.




# కన్నప్ప బుకింగ్స్ మాములుగా లేవుగా.. 24 గంటల్లోనే లక్షకి పైగా..

మంచు విష్ణు కన్నప్ప మరి కొద్ది గంటలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రేక్షకుల రెస్పాన్స్ చూసి మరోసారి మంచు విష్ణు కృతజ్ఞతలు తెలిపారు. ‘కన్నప్ప’ కోసం ముందస్తు బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. 24 గంటల్లోనే 1,15,000 టికెట్లు అమ్ముడయ్యాయి, అని ఈ విషయాన్ని ట్విట్టర్‌లో తెలిపారు. ఈ రేంజ్‌లో టికెట్ బుకింగ్స్ జరుగుతుండటంతో ఈ మూవీ తొలిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టడం ఖాయమని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ రకమైన ప్రీ-రిలీజ్ ప్రేమ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని విష్ణు అన్నారు. కన్నప్పకు ఇలాంటి మద్దతు ఇచ్చిన ప్రతి సినీ ప్రేమికుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అంటూ మంచు విష్ణు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇక ‘కన్నప్ప’ సినిమా ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్ షోలు జరుపుకుంటుంది, అలాగే ఇండియాలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీమియర్స్ మొదలవుతాయి. ఈ సినిమాను శివ భక్తుడు ‘కన్నప్ప’ జీవిత కథ ఆధారంగా నిర్మించారు. ఈ ప్రాజెక్టుపై మంచు విష్ణు అండ్ టీమ్‌కు చాలా నమ్మకముంది. హిందీ ఫైనల్ కాపీని ఇప్పటికే పలువురు ప్రముఖ సినీ వ్యక్తులు చూసి చిత్రం చాలా బాగుందని తెలియజేశారు. మంచు విష్ణు ఈ చిత్రాన్నితన డ్రీమ్ ప్రాజెక్ట్ గా భావిస్తున్న నేపథ్యంలో మూవీని భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో రూపొందించారు. %ఎఖీశ%, భారీ లొకేషన్స్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది.



# వెండితెరపైకి దశావతారాలు..

## పన్నెండేళ్లలో 7 సినిమాలు.. ఏవి ఎప్పుడంటే?

ప్రముఖ నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్ తాజాగా క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి పన్నెండేళ్ల ప్రణాళికతో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసీయూ) అనే ప్రాజెక్ట్ ప్రారంభించింది. ఈ యూనివర్స్‌లో భాగంగా రానున్న తొలి చిత్రం ‘మహావతార్ నరసింహ’. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి నిర్మించారు. ఈ చిత్రం 3డీ ఫార్మాట్‌లో ఐదు భాషల్లో జూలై 25న రిలీజ్ కానుంది. సామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి ‘రోర్ ఆఫ్ నరసింహ...’ పాటను రిలీజ్ చేశారు. సామ్ సీఎస్, రాకేందు మౌళి సాహిత్యం అందించి, పాడారు. ఈ సందర్భంగా అశ్విన్ కుమార్ మాట్లాడుతూ%-% “ఇది కేవలం సినిమా కాదు... ఆధ్యాత్మిక అనుభూతి” అన్నారు. “ఇప్పుడు మన కథలు వెండితెరపై అలరించబోతున్నాయి. ఇదో అద్భుతమైన సినిమా ప్రయాణం” అని శిల్పా ధవాన్ తెలిపారు. ఇదిలా ఉంటే... ఎంసీయూ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లో నరసింహ, 2027లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులానంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 ’ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ తెలిపారు.


### నేషనల్ క్రష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..!

# ఇలా చేస్తే రష్మికను కలిసే ఛాన్స్.. చాలా ఈజీ గురూ..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనకు కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెప్తుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

# మురుగన్ పుస్తకంతో దర్శనమిచ్చిన ఎన్టీఆర్.. ఆ సినిమా కోసమేనా.!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన “మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ (%వీబతీబస్త్రు: ఏష్ట్రవ ూశీతీస శీట ఔబతీ, ఏష్ట్రవ +శీస శీట ఔఱంసశీఎ%) అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,